విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, మార్చి 2023

గవిమఠం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: గవి మఠం చంద్రమౌళీశ్వరుని ఆలయ హుండీ లెక్కింపును గురువారం దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో లెక్కించారు. గత సంవత్సరం సెప్టెంబర్ 21 నుంచి ఈ సంవత్సరం మార్చి 9 వరకు భక్తుల నుంచి హుండీ ద్వారా ఆలయానికి రూ.88,275 వేలు రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండబండ దేవాలయ ఈవో రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విడపనకల్లు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రో గ్రాం నిర్వహణ అధికారి డాక్టర్ చేన్నకేశవులు గురువారం ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ కి చేశారు. ఇందులో భాగంగా ప్రతి నెల జరుగు ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ అభియాన్ కార్యక్రమానికి వచ్చిన గర్భవతులను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించు వైట్నావ్యర్ సంపూర్ణ పోషకాహారాన్ని తీసుకోవాలని, రక్తహీనత లేకుండా ఐరన్ మాత్రలు తీసుకోవాలని, హైరిస్క్ గర్భవతులు ప్రతి నెలా పరీక్షలు చేసుకోవాలని, ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం లో కూడా పరీక్షలు చేయించు కోవాలని తెలియజేశారు. అనంతరం కాన్పుల రిజిస్టర్, ఓపి, ఐపి, ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ అభియాన్ రిజిస్టర్, బాలింతల వార్డు, ల్యాబ్, ఫార్మసీని పరిశీలించి తన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జే.వి.శ్రీధర్, విడపనకల్ వైద్యాధికారి డా.ప్రమీలా దేవి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, కె.సి.మనెమ్మ, జి.జయభారతి , శర్మాష్ వలి, ఆరోగ్య మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పది ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని గుత్తి ఉప విద్యాశాఖాధికారి డిడి. శంకర్ ప్రసాద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం మండలంలోని చుక్కలూరు గ్రామపంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. మొదటగా స్కూల్ రికార్డులను విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదివే ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కలలు గన్న జీవితాన్ని నెరవేర్చడానికి కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాల న్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలలో ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర-జేఎన్టీయూ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఇండో ఎం ఐ ఎం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మెకానికల్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. 45 మంది బీ.టెక్ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు రాత పరీక్ష లో పాల్గొనగా వారిలో 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. త్వరలోనే కంపెనీకి ఎంపికైన ప్రతిభావంతుల జాబితాను కంపెనీ వెల్లడిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ వి. సుజాత పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య ఎం. విజయ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం రెక్టార్ కార్యాలయంలో నియామకాల పై ప్రణాళిక కార్యచరణ మొదలగు అంశాలపై కళాశాల ప్రిన్సిపల్, ఐ పి ఆర్ వి. సుమలత తో రెక్టార్, రిజిస్ట్రార్ సమీక్షించారు. కంపెనీ ప్రతినిధి హరీష్ , హెచ్ ఆర్ బిందు , మాధవ్ పాల్గొన్నారు.

మంగళసూత్రం, పట్టువస్త్రాలు అందజేత

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని జాజరకల్లు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, భార్య సుజాత దంపతులు గురువారం ఓ వివాహ శుభకార్యానికి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి భార్య సుజాత మంగళసూత్రంతో పాటు వధువరులకు వస్త్రాలను అందజేశారు. సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి జాజర కల్ గ్రామపంచాయతీ నందు వరుసగా రెండోసారి సర్పంచ్‌గా ఎన్నికైయారు. సర్పంచ్ ఎన్నికైనప్పటి నుండి వధూవరులకు పెళ్లి బట్టలు, మంగళ సూత్రాలు ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, ఎలక్ట్రిషియన్లకు ట్రాక్టర్ డ్రైవర్లకు, శానిటరీ మేస్త్రీలకు గ్రామ సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప చేతుల మీదుగా గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బట్టలు టవలు, చీరలు,పారలు, చెప్పలు, సబ్బులు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

11న పట్టుబడిన వాహనాలు వేలం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నేరాల్లో పట్టుబడిన వాహనాలను 11వ తేదీన శనివారం ఉరవకొండ లోని ఎక్సైజ్ కార్యాలయం ముందు వేలం వేయనున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బి. మారుతీ రావు తెలిపారు. గురువారం ఉరవకొండ లో విలేకరులతో మాట్లాడుతూ ఈ వేలం పాటలు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని, ఇందులో పాల్గొన తలచిన వారు 3 వేలు రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

మిట్స్ కళాశాల విజయభేరి

విశాలాంధ్ర -జేఎన్టీయూ ఏ: 11 వ జేఎన్టీయూ అనంతపురం ఇంటర్ కాలేజ్ పోటీలలో మిట్స్ కళాశాల విజయభేరి మోగిం చింది అని కళాశాల ప్రిన్సిపల్ డా.సి. యువరాజు పేర్కొన్నారు. గూడూరు ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పోటీలలో బాస్కెట్‌బాల్ పురుషుల విజేతలు , మహిళల టెన్నికాయిట్ డబుల్స్ విజేత మహిళల సింగిల్స్ టెన్నికాయిట్ విజేతలు గా నిలిచారు అన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్ అభినందనలు తెలిపారు.

గర్భిణులు సకాలంలో పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-శెట్టూరు: గర్భవతులు రక్త పరీక్ష పోషకాహార విలువ గల ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్యాధికారి వీరబ్బాయి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భవతులకు పరీక్షలు నిర్వహణ కార్యక్రమం పై గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వీరబ్బాయి ఆకస్మికంగా నిర్వహించారు. అనంతరం వారు గర్భవతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భవతులు సకాలంలో పోషకాహారం తీసుకోవాలని వారు సూచించారు. గర్భవతిగా ఉన్నప్పుడు రెట్టింపు మోతాదులో ఆహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డల పోషకావసరాలు తీరి ఆరోగ్యవంతులుగా వుంటారు. తల్లిలో పౌష్టికాహార లోపం వుంటే పిల్లలు మరణించవచ్చు, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆహారం తీసుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తరుణ్ సాయి, శోభ లత, సూపర్వైజర్ సుమతి, వరలక్ష్మి, స్టాఫ్ నర్స్ భవాని, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు , పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: సీఎం జగన్ పాలనలో మహిళలకు స్వేచ్ఛ, రక్షణ లేకుండా పోయిందని టీడీపీ కౌన్సిలర్ కురుబ ప్రశాంతి మండిపడ్డారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ మహిళలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై రోజు రోజుకు లైంగిక వేధింపులు, హత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుళ్లారి జ్యోతి, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్ కుమారి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముదిగల్లు జ్యోతి, మాజీ కౌన్సిలర్ సుమలత, భలే నాగమణి ,బీగాల ఉమ, పోరాళ్ల గౌరీ, వడ్డే పద్మ, విజయ కుమారి, సువర్ణమ్మ, శకుంతల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: పిడిఎఫ్ తరపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిలు గా పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నిక బరిలో ఉన్నందున మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరుతూ గురువారం ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులను పట్టభద్రులను కలిసి ప్రజా సంఘాల నాయకులు ప్రచారం చేపట్టారు. ఈ.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కురుగుంట మనోహర్, ఏఐవైఎఫ్ ఉరవకొండ తాలూకా మాజీ అధ్యక్షులు తలారి మల్లికార్జున, విద్యార్థి సంఘ నాయకులు చిరంజీవి, ప్రమోద్, ఆశోక్, కరుణాకర్ పాల్గొన్నారు.

గుంతకల్లు: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉమ్మడి పిడిఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి కె, పోతుల నాగరాజు కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గురువారం పట్టణంలో కే.జీ.బీ.వీ స్కూల్ లో టీచర్స్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం ఆర్గనైజింగ్ కార్యదర్శి

వి.వినోద్ కరపత్రాలు పంపిణీ చేసి అభ్యర్థించారు. ఏఐవైఎఫ్ నాయకులు కే.మల్లయ్య, మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి రామాంజినమ్మ, ప్రజానాట్య మండలి పట్టణ కార్యదర్శి కే.పుల్లయ్య, మహిళా నాయకులు లక్ష్మి, ఏఐఎస్ ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి రాజ్ కుమార్ , రాజేష్,శిక్షావలి, పాల్గొన్నారు.

విడపనకల్లు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డికి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం విడపనకల్లు, హవళిగి, పాల్తూరు పాఠశాల నందు సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చెన్న రాయుడు, వజ్రకరూర్ మండల నాయకులు సుల్తాన్ ప్రచారం నిర్వహించడం జరిగింది. అందువలన పిడిఎఫ్ ఎమ్మెల్సీలను బలపరిచి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

రాయదుర్గంరూరల్: జిల్లా కార్య వర్గ సభ్యులు సంజీవప్ప, సి.పి.ఐ.జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి బ్యాలెట్ నెంబర్ 03 నెంబర్ కు మొదటి ప్రాధాన్యత తో ఓటు వేసి గెలిపించాలి, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థి పోతుల నాగరాజు బ్యాలెట్ నెంబర్ 27 నెంబర్ కు మొదటి ప్రాధాన్యత తో ఓటు వేసి గెలిపించాలని, రాయదుర్గం పట్టణంలో విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ, రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్,నాయకులు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ రాయదుర్గం తాలూకా అధ్యక్షుడు అంజి, సిపిఐ నాయకులు గురుస్వామి, తిప్పే స్వామి, నరసింహులు, హనుమంతు, గోస్వేర్ , నిరంజన్ రెడ్డి, దుర్గన్న,నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

ఆంధ్రాజట్టుకు పాల్తూరు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అండర్, 14 ఆంధ్రప్రదేశ్ కబడ్డీ జట్టుకు పాల్తూరు విద్యార్థి వరుణ్ కుమార్ ఎంపిక అయ్యారు. ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన చిత్తూరు జిల్లా నగరిలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అత్యంత ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యారు . ఈసందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వమంగళ, పిడి శ్రీనివాసులు మాట్లాడుతూ అంత రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వివిధ జిల్లాల్లో వ్యక్తిగతంగా మొత్తం ఆడిన 3 మ్యాచ్ లో 34 పాయింట్లు సాధించి జిల్లా జట్టుకు ముందు కొనసాగడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. ఈ సందర్భంగా వరుణ్ కుమార్, జాతీయస్థాయిలో కూడా రాణించాలని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మృతుడికి నివాళి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని పాత హడలి గ్రామానికి చెందిన బోయ వన్నూరుస్వామి(29) బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం ఉదయం సమాచారం అందుకున్న రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప, ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్ టి సి దన్న, ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులతో కలిసి మృతుడు ఇంటికి వెళ్లి స్వగృహం చేరుకొని పూలమాలలు వేసి నివాళి అర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దహన సంస్కారాలకు రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరపున రూ.5,100 ఆయనకు అందించి దహన సంస్కారం పూర్తి చేయాలని తెలిపారు. వాల్మీకి సంఘం యూత్ హరీష్ కుమార్, ఆ సేవా సమితి సభ్యులు నాయకుల సిద్దలింగప్ప , ఆ సేవా సమితి మీడియా సహాయకులు తలారి మల్లయ్య, మిత్రులు పైగిరి హమాలీ యూనియన్ అధ్యక్షులు కురుబ గురు మాల్ శ్రీనివాసులు, మిత్రుడు గాజుల భీమరాజు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

రిటర్నింగ్ అధికారి ఎస్. నాగలక్ష్మి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో ప్రిసైడింగ్ అధికారులు , సెక్టోరియల్ అధికారులకు నిర్వహిస్తున్న రెండవ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మెటీరియల్ లోని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. శిక్షణ సమయంలోనే అధికారులు తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ తీసుకొని వెళ్ళేసమయంలో వారికి అందిస్తున్న మెటీరియల్ ని రిసెప్షన్ కౌంటర్ లోనే సరి చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారులతో పాటు ఇతర సిబ్బంది సైతం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లోనూ మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ముందు రోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు. కాబట్టి వారు పోలింగ్ కేంద్రాల్లోనే ఉండాలని, ఎక్కడ బయట తిరగరాదని తెలిపారు. ఉదయం ఏడున్నర గంటలకల్లా పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలకు వంపాలని అభ్యర్థులకు చెప్పడం జరిగిందన్నారు. అంతకుముందే పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని విధాల సన్నద్ధమై ఉండాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు వచ్చాక వారికి బాలెట్ బాక్స్ లను చూపించి, ఖాళీగా ఉందని ధ్రువీకరించి, డిక్లరేషన్ లో వారితో సంతకం తీసుకొని సీల్ చేయాలన్నారు. ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.ఆరోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వచ్చే ఓటర్లను అనుమతి చాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో అంతలోపు క్యూలో నిలబడి ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి వారికి మాత్రమే ఓటింగ్ కు అనుమతించా లన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్,డిఆర్వో గాయత్రీ దేవి, కళ్యాణ దుర్గం,గుంతకల్ ఆర్డీవోలు ఏ.నిశాంత్ రెడ్డి , రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి

అధికారులను నిలదీసిన సభ్యులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యులు మరియు సర్పంచులు అధికారులను నిలదీశారు. గురువారం ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చంద్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న సబ్సిడీ బియ్యం ప్రజలకు సక్రమంగా అందడం లేదని డోర్ డెలివరీ కోసం పెట్టిన వాహనాలు సక్రమంగా పనిచేయడం లేదని అనేకమంది లబ్ధిదారులకు నెలనెలా బియ్యం అందడం లేదని సభ్యులు పేర్కొన్నారు ప్రభుత్వం అందిస్తున్న చెక్కెర, కందిపప్పు, ప్యాకెట్లపై కొంతమంది అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని సభ్యులు ప్రశ్నించారు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఉరవకొండ పట్టణంలో అనేక ప్రాంతాల్లో తాగునీటి పైపులు లీకేజీలు అవుతున్నాయని వాటిని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సమావేశానికి కూడా రాని విద్యుత్ శాఖ ఏఈ పైన వైద్య శాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని కొంతమంది సభ్యులు డిమాండ్ చేశారు. దీనిపై అధికారులు స్పందిస్తూ లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ షాబుద్దీన్ తెలిపారు. సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. వీటితో పాటు అనేకమంది సభ్యులు అనేక సమస్యలను సమావేశంలో చర్చించారు. జడ్పీటిసి సభ్యులు ఏసి పార్వతమ్మ, ఎంపీడీవో చంద్రమౌళి, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో రాజకీయ నాయకుల సందడి

విశాలాంధ్ర-శింగనమల: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని దేవరకొండ సమీపంలో గల టిటిడి కళ్యాణ మండపంలోశింగనమల మండల సిపిఐ పార్టీ కార్యదర్శి తరిమెల రామాంజి రెండవ కూతురి వివాహ మహోత్సవంలో పలు రాజకీయ పార్టీల ప్రముఖులైన సిపిఐ పార్టీ జిల్లా రథసారధులు జిల్లా కార్యదర్శి సి ,జాఫర్, సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి, నారాయణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి, కేశవరెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి ,లింగమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డి పెద్దయ్య, నాగరాజు, బి కె ఎస్ మండల కార్యదర్శి మర్రి స్వామి, వెంకట, బండల రామాంజనేయులు, పార్టీలకతీతంగా వైయస్సార్ పార్టీ రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, సింగిల్ విండోప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ రెడ్డి, గోకుల్ రెడ్డి, బికెఎస్ ప్రెసిడెంట్ పార్వతమ్మ, గోవర్ధన రెడ్డి, బాలిరెడ్డి, శింగనమలజెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ద్విసభ్య కమిటీ సభ్యులుముంటి మదుగు కేశవరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధిదండు శ్రీనివాసులు, ఎక్స్ జడ్పిటిసి రామలింగారెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి, పొదరాల రవీంద్ర, కేశన్న, ఇల్లూరు రామంజి, నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

జోరుగా ప్రచారం

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ఉదిరిపికొండ లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి కోరారు. బైరెడ్డి రామచంద్రారెడ్డి, సిద్దారెడ్డి, మంజునాథ్ రెడ్డి, నరేష్, రామ్మోహన్, కిష్టప్ప, లక్ష్మయ్య యాదవ్, రామన్న పాల్గొన్నారు.

విడపనకల్లు: వైసీపీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసల రవీంద్ర రెడ్డి మరియు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని గురువారం ఉరవకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీలేఖ, హవళిగి భూమా విజయ్, తలారి రుద్ర, ఓబులేసు, రాజు, భూమా బసవరాజు అన్నారు. విడపనకల్లు, మాళాపురం సచివాలయాల సిబ్బందిని, పాఠశాల, పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలసి ఓటు వేయాలని అభ్యర్థించారు.

రాప్తాడు: రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేయుచున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని టీడీపీ నాయకులు కోరారు. ఈ క్రమంలో ఎం.చెర్లోపల్లి, మరూరు, గొల్లపల్లి, హంపాపురం, రామనేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ వంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి బిల్లుపాటి శీనా, సర్పంచుల పసుపుల లక్ష్మీదేవి, సాకే తిరుపాలు, నరేష్, ఎంపీటీసీలు జాఫర్, రవి, నాయకులు గజ్జల నారాయణస్వామి, రామక్రిష్ణ, పసుపుల బాలయ్య, రామనేపల్లి లక్ష్మన్న, రాము, గేట్ సత్తి, కేశవ, ముత్యాలు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రాప్తాడు: రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వైసీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి కోరారు. గురువారం పాలచెర్ల, భోగినేపల్లి, గాండ్లపర్తి గ్రామాల్లో పట్టభద్రుల మెజారిటీతో గెలిపించాలని కోరారు.

యాడికి: మార్చి 13వతేదిన జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ శాసనమండలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న షేక్ గైబులికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులు పలువురు మండల కేంద్రం యాడికి రాయలచెరువు గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి షేక్ గైబు వలి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో తిరిగి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ పేపర్లో మీ ఓటును షేక్ గైబు వలి వరుస సంఖ్య 46 ఎదురుగా ఒకటి సం ఖ్య రాసి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జూటూరు అబ్దుల్ రజాక్, యువ యూత్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, యూత్ కోశాధికారి సర్దార్ వలి, యూత్ నాయకులు భాష తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: అపరిష్కృతంగా ఉన్న విశ్రాంతి ఉద్యోగుల యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉరవకొండలో విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ట్రెజరీ అధికారి కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కె. కిష్టప్ప మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా యూనియన్ల ఆదేశాల మేరకు సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెన్షనర్లకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2018 జూలై 1 నుంచి బకాయి ఉన్న డిఏ అరియర్స్ వెంటనే చెల్లించాలని, అలాగే ప్రస్తుత బకాయి ఉన్న డిఆర్ విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని, 11వ పిఆర్సీ అరియర్స్ ను వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు పే ఫిక్సేషన్ స్టేట్మెంట్ ఇవ్వాలని మరియు 11వ పిఆర్సీ లో ఉన్న అసంబద్ధతలు సవరణకు అనా మలీస్ కమిటీ ఏర్పాటు చేయాలని 2023 జూలై 1 నుంచి వేతన సవరణ అమలు చేయాల్సి ఉన్నందున తక్షణమే 12వ కమిషన్ ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ట్రెజరీ అధికారి కి మరియు తాసిల్దార్ కు కూడా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా విభాగం బార్ అసోసియేషన్ ప్రారంభం

విశాలాంధ్ర-హిందూపురం టౌన్: హిందూపురం బార్ అసోసియేషన్ మహిళా విభాగాన్ని గురువారం అదనపు జిల్లా జడ్జి శైలజ ప్రారంభించారు. స్థానిక కోర్టు ఆవరణలో ఉన్న భవనాన్ని మహిళా న్యాయవాదుల కోసం ఏ .డి .జె కే టాయించారు. దీంతో ఆ భవనాన్ని ప్రత్యేకంగా రూపుదిద్దడంతో ఏ డీజే తో పాటు న్యాయమూర్తులు శ్రీధర్, రాజ్యలక్ష్మి ,ఆనంద తీర్థ, సుకుమార్ లు ప్రారంభించారు. న్యాయమూర్తులు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం ఏ డి జె కోర్ట్ ఆవరణలో శైలజ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగప్ప ,ఏపీపి ఇందాద్ ,ఏజిపి శ్రీనివాస్ రెడ్డి , మహిళా న్యాయవాదులు కళావతి, రత్నమ్మ ,సంతోషి కుమారి, నవేరా ,వందన ,పవిత్ర, అంజనమ్మ పాల్గొన్నారు.

ఏసీబీ వలలో వీఆర్ఓ

విశాలాంధ్ర-రొళ్ల:-మండలంలోని దొడ్డేరి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తు వీఆర్వోగా పనిచేస్తున్న లక్ష్మీదేవి లంచం తీసుకుంటూ ఏసీబీ దాడిలో పట్టుబడింది అప్పేపల్లి గ్రామానికి చెందిన రైతు గోవిందరెడ్డి ఫిర్యాదు మేరకు కర్నూల్ ఏసీబీ డిఎస్పి శివనారాయణస్వామి గురువారం మండల కేంద్రంలో ఉన్న వీఆర్వో ఇంటిలో రైతు దగ్గర నుండి 6000వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి నగదును స్వాధీనం పరుచుకొని వీఆర్వో లక్ష్మీదేవి పై కేసు నమోదు చేశామని వారు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి కాకి పంచాయతీ అప్పేపల్లి గ్రామానికి చెందిన రైతు గోవిందరెడ్డి వాళ్ళ నాన్న 2006 సంవత్సరంలో మరణించగా వాళ్ళ తల్లి రంగమ్మ పేరు మీద ముటేషన్ పట్టాదారు పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకొని వీఆర్ఓ లక్ష్మీదేవిని కలవగా ఆమె రైతునుండి 15000 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసింది రైతు అంత నగదు ఇచ్చుకోలేక 9000 మాత్రమే ఇస్తానని బేరం కుదుర్చుకున్నారు ముందస్తుగా 3000 చెల్లించరారు అనంతరం గోవిందరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు పథకం ప్రకారం గురువారం లక్ష్మీదేవి ఇంటిలో మిగిలిన 6000 వేలు రూ.వీఆర్వో లక్ష్మీదేవికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి నగదును స్వాధీనం చేసుకొని ఆమెను అదుపులోకి తీసుకున్నారు వీఆర్వో లక్ష్మీదేవిని శుక్రవారం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని డిఎస్పి తెలిపారు వీరి వెంట ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి శంకర్ రెడ్డి హేమంత్ కుమార్ రెడ్డి మోహన్ కృష్ణ శాంతి లాల్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య యత్నం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కమ్మల వాండ్ల పల్లి గ్రామానికి చెందిన సురేష్ (21)అను యువకుడు ఒంటిపై పెట్రోల్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. కులవృత్తిపై జీవనం సాగిస్తున్న సురేష్ ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటి ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా చుట్టుప్రక్కల వారు కనుగొని మంటలను ఆర్పి వేసి 108 వాహనంలో గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యా యత్నానికి గల కారణాలు తెలియ రాలేదు.

శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని ముతేపల్లి గ్రామంగుండా మధూడి సబ్ స్టేషన్ కు అమర్చిన 11 కేవి విద్యుత్ స్థంబాలు సిమెంట్ పిచ్చులు ఊడి ఇనువ కడ్డీలు తేలి రేపో మాపో కులడానికి సిద్దంగా ఉన్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

మంజునాథ్ ఇంటికి అనుకోని వున్నా స్థంభం పూర్తిగా దెబ్బతినడంతో తన పశువుల పాక పై ఎప్పుడు కూలుతుందేమోనాన్న భయం తో బిక్కుబిక్కుమాంటూ కాలయాపన చేస్తున్నారు. పశువుల పాక లో 4 పాడిపశువులును పోసిస్తున్నారు. అనుకోని ప్రమాదం సంభవిస్తే ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులో కొట్టుమిటాడుతున్నామని రైతు మంజునాథ్ ఆవేదన చెందుతున్నాడు. విషయం తెలుసుకొన్న ఎఇ శ్రీనివాస్ బాబు ముతేపల్లి గ్రామం లో శిథిలావాస్థకు చేరిన 11 కేవి విద్యుత్ స్థంబాలను పరిశీలించారు.

ఘన నివాళి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు చందమూరు విజయ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి గురువారం మాజీ మంత్రి పరిటాల సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విజయ్ కుమార్ ఘాటుకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, మా రామగిరి మాజీ మండలాధ్యక్షుడు రంగయ్య, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అమరేంద్ర, దండు ఓబులేసు, తెలుగు యువత అధ్యక్షులు బెస్త నాగార్జున, నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు భార్గవ్ గౌడ్, చెన్నకేశవ గౌడ్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలకు అవకాశం ఇద్దాం... విఘ్నులారా ఆలోచించండి

విశాలాంధ్ర-తనకల్లు: ప్రశ్నించి సమస్యలను పరిష్కరించే గలాలకు మద్దతిచ్చి శాసనమండలికి పంపిద్దామని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేవి రమణ, మండల కార్యదర్శి ఇక్బాల్ తదితరులు మండల కేంద్రంలోని గోవింద, నరసింహారెడ్డి, జూనియర్ కళాశాల తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నాయకులకు ప్రశ్నించే గొంతుకులకు అవకాశం ఇద్దాం అన్నారు. మన సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై రైతు సమస్యలపై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులైన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకొని, పదవులలో బానిసత్వాన్ని రూపుమాపల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలం చెంది ఎన్నికల ముందు మాయమాటలు చెబుతున్నారని, సమాజంపై అవగాహన లేని ప్రజలు ప్రలోభాలకు మాయమాటలకు లోన్ అవుతారని, ఇప్పుడున్న పరిస్థితులను అర్థం చేసుకొని మనకు మన సమస్యలపై పోరాడే నాయకులను ఎన్నుకొని సమ సమాజ నిర్మాణానికి నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, మండల సహాయ కార్యదర్శి కరీముల్లా, రైతు సంఘం నాయకులు రెడ్డప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: జాతీయ నూలిపురుగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో మండలస్థాయి అధికారులు ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు తో సమీక్షా సమావేశం నిర్వహించునట్లు ఎంపిడివో శకుంతల ఒక ప్రకటనలో తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్ర ప్రదేశ్ జేఏసీ అమరావతి రాష్ట్రకమిటీ పిలుపుమేరకు గురువారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరవుతున్న పెనుకొండ సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ఉద్యోగులు తమ హక్కుల కోసం ఎన్ని రోజుల నుంచి ప్రభుత్వానికి డిమాండ్లు ఉంచిన ప్రభుత్వము సకాలంలో స్పందించకపోవడంతో మా యొక్క డిమాండ్లను నెరవేర్చకపోవడంతో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి కార్యాలయాలకు వెళ్తున్నామని వారు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం పింఛన్దారుల పలు అపరిష్కృత సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా పోరాటాలు సలుపుతామని ధర్మవరం తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చలపతి,కార్యదర్శి నర్సిరెడ్డి, కోశాధికారి సుధాకర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆర్డిఓ తిప్పే నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 01-7-2018 నుండి బకాయి ఉన్న డిఆర్ అరియర్ను సత్వరమే చెల్లించాలని, అరియర్స్ తోపాటు ప్రస్తుతం బకాయి ఉన్న డిఆర్ విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్స్ తక్షణమే చెల్లించాలని, నాన్ ఫైనాన్షియల్ ఐటమ్స్ విషయాలు సంబంధిత సబ్ ట్రెజరీ లోనే పూర్తి చేయనట్లు తగు చర్యలు గైకొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

– కలెక్టర్ బసంత్ కుమార్

విశాలాంధ్ర-పుట్టపర్తి : భవిష్యత్తు తరాల పిల్లల ఆరోగ్యం కోసం రెండు రోజులపాటు నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వసంత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్యాధికారి ఎస్ వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం జిల్లా కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ఈనెల 14, 18 తేదీలలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఐటిఐ, పాలిటెక్నికల్, అంగనవాడి కేంద్రాలలో ఒకటి నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్న భోజనం అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో చప్పరించి మింగే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంగనవాడి కేంద్రాలలో ఒకటి నుంచి రెండేళ్ల పిల్లలకు అర్ధమాత్రని మూడు నుంచి ఐదు ఏళ్ల వారికి ఒక మాత్ర ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాసంస్థలు, సర్వ శిక్ష అభియాన్ పీవోలు, ఐసిడిఎస్, డి ఆర్ డి ఎ, మునిసిపల్ కమిషనర్లు అన్ని సంక్షేమ శాఖలు భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో, ఎంతమంది విద్యార్థులు ఉన్నారో శనివారం నాటికి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆ లోపల మాత్రలను సిద్ధం చేయాలని కోరారు. డిఇఓ మీనాక్షి, ప్రోగ్రాం అధికారి కుళ్లాయ స్వామి, డాక్టర్ నివేదిత, డి ఆర్ డి ఏ పిడి నరసయ్య, బి సి, ఎస్ టి, ఎస్ సి సంక్షేమ శాఖ అధికారులు నిర్మల జ్యోతి, శివ రంగ ప్రసాద్, మోహనరావు, పుట్టపర్తి కమిషనర్ వెంకటరామిరెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మేరెడ్డిపల్లిలో విద్యుదాఘాతం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని మందలపల్లి పంచాయతీ మేరెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటిలోని సామాగ్రి ఎలక్ట్రిక్ వస్తువులు పూర్తిగా కాలిపోయి దాదాపు 3 లక్షల పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు నేసే రామకృష్ణ తెలిపారు. రేకుల షెడ్డులో కాపురం ఉంటున్న రామకృష్ణ పొలం పనులకు వెళ్లాడు, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లారు. అయితే గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంటిలోని 20వేల నగదు, టీవీ, బీరువా, ఫ్రిడ్జ్, బట్టలు, ధాన్యం తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయి నష్టం జరిగిందన్నారు. ఆ సమయంలో చుట్టుప్రక్కల వారు కనుగొని మంటలను అర్పడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు.

బాధితులను ఆదుకోవడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: బాధితులను ఆదుకోవడమే ప్రభుత్వము యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారి స్వగృహంలో నియోజకవర్గంలోని 26 మంది బాధితులకు రూ.34.45 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నవరత్నాల పేరిటన అన్ని వర్గాల వారిని ఆదుకోవడం జరుగుతుందని, ప్రజలు కూడా ప్రభుత్వం వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూపుతున్న చొరవ, కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గుర్రపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రను గెలిపించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పశ్చిమ రాయలసీమ పట్టపద్రుల ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎం రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ గుండా పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు పట్టణంలో ప్రచారంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాప్తాటి రాము, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నబి రసూల్, సీనియర్ నాయకులు పూజారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం

ఓటమి భయంతో ప్రలోభాలకు తెర లేపిన వైసీపీ

విద్యావంతులు కచ్చితంగాబుద్ధి చెబుతారు

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-సికేపల్లి: పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఓటమి ఖాయమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా స్కూలు, జిల్లా పరిషత్ హై స్కూలు, అనంతపురం రూరల్ మండలం, కురుగుంట సమీపంలోని బాలికల గురుకుల పాఠశాల, బాలికల గురుకుల జూనియర్ కాలేజ్ తదితర విద్యాసంస్థలు, కార్యాలయాల్లో ప్రచార కార్యక్రమం చేపట్టారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి.. పట్టభద్రుల ఇళ్ల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రభుత్వ హయాంలో చదువుకున్న వారికి ఎంత మేలు జరిగిందో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో ఆలోచించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయం అయిందని అందుకే ఆ పార్టీ నాయకులు దొంగ ఓట్లు నమోదు చేసి వాటితో గట్టెక్కాలనే ఆలోచనతోపాటు ప్రలోభాలకు కూడా తెర లేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేధావులు, పట్టబద్రులు పాల్గొనే ఎన్నికలను కూడా కలుషితం చేసే విధంగా వైసిపి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికే నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని కచ్చితంగా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని.. ఉద్యోగులకు కనీసం ఒకటవ తేదీ కూడా వేతనాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. అందుకే ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. సునీతమ్మ వెంట మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నాగర్జున, పవన్, భార్గవ్ గౌడ్, న్యామద్దల కిష్టప్ప, రాజు, గేటు కిష్టప్ప, దాంట్లో ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

పెన్షనర్ల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వం పెన్షన్దారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణయ్య తెలిపారు. తాహసిల్దార్ రామాంజనేయ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు పెన్షన్ దారులకు ఆలస్యంగా జీతాలు ఇస్తున్నారని ఒకటవ తేదీ చెల్లించాలన్నారు. నూతన వేతన సవరణ అమలు చేయాలని, తక్షణమే వాటికి కమిటీ వేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులు చెల్లించాలన్నారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గఫార్, రిటైర్డ్ హెచ్ఎం సుభాన్, రిటైర్డ్ ఉద్యోగులు వెంకటప్ప, రామాంజనేయులు వీరితోపాటు మరికొందరు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-అగళి: మడకశిర మండలంలోని పెనుగొండ రోడ్డు లో వున్నా వ్యవసాయ ఎన్జీరంగా ఇంజనీరింగ్ కాలేజ్ యూనివర్సిటీ లో గ్రాడ్యుయేట్ ఓటర్ల ను కలిసి బిజెపి తరపున ఎన్నికల బరిలో నిలిచిన నగరూరు రాఘవేంద్ర కు ప్రాధాన్యత ఓటు వేయాలని జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి అభ్యర్థించారు. కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు లెక్చరర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర కు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నీతృత్వంలోని కేంద్రప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, హిందూపురం పట్టణ కార్యదర్శి మంజు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, పట్టణ ట్రెజరర్ కె ఆర్ వి గుప్తా, పెన్నప్ప, ప్రభు, రాము, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ పార్థసారథి మాట్లాడుతూ రాష్టంలో వైకాపా ప్రభుత్వం తో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. కావున ప్రతి ఓటర్ తమ అమూల్యమైన ఓటును రాఘవేంద్ర నగరూరు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అమడగూరు: భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరుకి మద్దతుగా అమడగూరు మండలం ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మహిళ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుమతి సురాని, బిజెపి కిషన్ మార్చ జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు ఐ రాము, గిరిజమ్మ , ఉత్తప్ప, వేమనారాయణ, సురేంద్ర, వెంకటనా రాయణ, గంగులప్ప, ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, బి జె పి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు గురువారం కోర్టు ప్రాంగణం నందు బార్ అసోసియేషన్ లోపెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ మాట్లాడుతూ 13వ తేదీ జరుగు పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా లాయర్లతో ప్రచార కార్యక్రమం నిర్వహించి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ వ్కె.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పట్టణ మరియు మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశంతో రాష్ట్రాన్ని అన్యాయం చేస్తున్న సీఎం

విశాలాంధ్ర-గోరంట్ల: ఒక్క అవకాశం ఇవ్వాలని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అభివృద్ధి చేయకుండా పరిశ్రమలు తీసుకురాకుండా రాష్ట్రాన్ని అన్యాయం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్ప, మరియు టిడిపి సహాయ కార్యదర్శి పెనుకొండ సవితమ్మ గోరంట్ల పట్టణంలోని నిమ్మల స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. అలాగే విద్యావంతులు ఉద్యోగులు ఏ నాయకుడైతే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడు. ఆ నాయకుడికి పట్టం కట్టాలని ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ఉద్యోగులకు పిఆర్సి ఇస్తానని చెప్పి ఇంతవరకు హామీ నెరవేర్చలేదని, పరిశ్రమలు తీసుకురాకుండా కేవలం ప్రకటనలు చేస్తూ కాలం గడుపుతున్నారని, రాష్ట్రంలో ఏమి అభివృద్ధి జరిగిందో చూపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే అన్ని విధాల అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఒకటో నెంబర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గోరంట్ల మండలంలోని వానవోలు, పులేరు బూదిలి, తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు తదితర గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, టిడిపి నాయకులు బాలకృష్ణ చౌదరి, శ్రీనివాసులు, నిమ్మల శ్రీధర్,మాజీ పెనుగొండ మండల టిడిపి కన్వీనర్ శ్రీరాములు, త్రివేంద్ర నాయుడు, మారుతి వీరన్న మాజీ సర్పంచ్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మరియు సోమందేపల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు విచ్చేసిన గర్భిణీ లకు గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత గర్భిణీల కోసం మంచి పౌష్టిక ఆహారం మరియు భోజన వసతి మంచినీటి వసతి కల్పించారు. ప్రతివారం 3 మండల కేంద్రాలలోనూ గర్భిణీల కోసం భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని అన్ని గ్రామాల సమస్యలను పరిష్కరించుట మా లక్ష్యము అని మండల పరిషత్ అధ్యక్షులు గిరక రమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశంను గురువారం గిరక రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ విభాగముల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీడీవో మమతా దేవి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల అధికారి అనుమతితోనే ఈ సమావేశమును నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. సూపరిడెంట్ రామచంద్ర, వైస్ ఎంపీపీ ప్రతాపరెడ్డి, మండల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ చెస్ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సౌత్ జోన్ చెస్ పోటీలకు పట్టణంలోని కే. హెచ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన డి. వంశీకృష్ణ (బి.కాం) తృతీయ సంవత్సరం ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.కే.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 10 వ తేదీ నుండి ప్రారంభమయ్యేటువంటి సౌత్ జోన్ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ప్రిన్సిపల్ డా . కె ప్రభాకర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ టి.జీవన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ బి.ఆనంద్ , డా.యస్ .చిట్టెమ్మ, డా.యస్ షమీవుల్లా, ఏ.కిరణ్ కుమార్, డా.బి గోపాల్ నాయక్,యస్ పావని ,యం భువనేశ్వరి, యం పుష్పవతి ,జి గౌతమి అభినందించారు.

రక్తపోటు, చక్కెర స్థాయి అదుపులో ఉంచుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మానవ శరీరంలోని మలినాలను బయటకు పంపడంలో కిడ్నీలది కీలక పాత్ర అవుతుందని.. రక్తపోటు, చక్కెర వ్యాధి స్థాయిలు,, ఈ రెండు అదుపులో ఉంచుకుంటే కిడ్నీలను కాపాడుకునే అవకాశం ఉందని స్పందన హాస్పిటల్ డాక్టర్. పావని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అంతర్జాతీయ కిడ్నీ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా పలు విషయాలను వారు వెల్లడించారు. శీతల పానీయాలకు వీలైనంత దూరంగా ఉండాలని, అన్నిటికీ మించి చీటికిమాటికి నొప్పి నివారణ మాత్రలు వాడకుండా ఉంటే చాలా మంచిదని వారు తెలిపారు.